# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 256 | పేజీలు: 4 | వెల: రూ.4/- | బుధవారం 13 మే 2026 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహిస్తే

# కలెక్టర్లపైనా చర్యలు తప్పవు

సీఎం రేవంత్ రెడ్డి

రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని దిశానిర్దేశం

కొనుగోళ్లపై ఎప్పటికప్పుడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నివేదికలు పంపించాలని ఆదేశాలు

ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లపై సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, మే 12 (నమస్తే ఉదయం)**

రాష్ట్రంలో ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, జిల్లా కలెక్టర్లు సంబంధిత అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి కొనుగోళ్ల తీరును పరిశీలించాలని ఆదేశించారు. గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు గోడౌన్స్‌కు తరలించాలన్నారు.

ధాన్యం సేకరణలో జాప్యం : రాష్ట్రంలో ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లపై సీఎం రేవంత్‌రెడ్డి తన నివాసంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీ వేం నరేందర్ రెడ్డి ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ధాన్యం సేకరణలోని సమస్యలపై వివరాలను తెలుసుకున్నారు. గత కొద్ది రోజులుగా ధాన్యం సేకరణలో కొంతమంది అధికారుల నిర్లక్ష్యంతో తీవ్ర జాప్యం జరుగుతుందని రైతన్నలు ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సీఎం పూర్తి వివరాలను ఆయా జిల్లా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. సేకరించిన ..మిగతా 2లో



## బిఆర్ఎస్ నేతలతో

# కెసిఆర్ భేటీ

కష్టపడేటోళ్ళకే పార్టీలో పదవులు... సంస్థాగత నిర్మాణంపై దృష్టి...

బండి సంజయ్ కొడుకు కేసు,

ప్రధాని పర్యటనపై కేసీఆర్ ఆరా

**హైదరాబాద్, మే 12 (నమస్తే ఉదయం)**

బీఆర్ఎస్ ముఖ్య నేతలతో పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ భేటీ దాదాపు ఆరు గంటలుగా కొనసాగింది. ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో కేసీఆర్ వివిధ అంశాలపై పార్టీ నేతలతో సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా పార్టీ సంస్థాగత నిర్మాణం, సభ్యత్వ నవటరీదు ప్రక్రియ, పార్టీ ఇన్‌ఛార్జ్‌ల నియామకం సహా పార్టీ బలోపేతం వంటి ముఖ్యమైన విషయాలపై కేసీఆర్ అధ్యక్షతన చర్చ జరిగినట్లు సమాచారం. ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా పార్టీ ప్రధాన కార్యదర్శులు, మండలి, శాసనసభా పక్షాల ఉపనాయకులు పాల్గొన్నారు. అలాగే అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు హరీశ్ రావు, సబితా రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, శాసన మండలి ఫ్లోర్ లీడర్ సిరికొండ మధుసూదనాచారి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు ఎల్.రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు ఉన్న గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీల రద్దుపైనా సుదీర్ఘ చర్చ కొనసాగినట్లు తెలుస్తోంది. ఈ కమిటీల స్థానంలో కొత్త కమిటీలను ఎన్నుకోవాలని కేసీఆర్ ఆదేశించినట్లు సమాచారం. కమిటీల్లో పార్టీ కోసం కష్టపడి పని చేసే యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ, జీహెచ్ఎంసీ ఎన్నికలపైనా నేతలతో కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. మరోవైపు ప్రధాని నరేంద్ర వటరీదీ ఇటీవల తెలంగాణ పర్యటనపైనా కేసీఆర్ ఆరా తీస్తున్నట్లు సమాచారం. బండి సంజరు కుమారుడి కేసు వ్యవహారం కూడా చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ అంశం గురించి కేసీఆర్‌కు బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ వివరించినట్లు సమాచారం. కొత్తగా పార్టీ సభ్యత్వ నవటరీదు కార్యక్రమంపైనా బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ చర్చించారు. అలాగే ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై బలంగా పోరాటాలు చేయాలని నేతలను కేసీఆర్ ఆదేశించినట్లు తెలుస్తోంది. ప్రధానంగా పార్టీ బలోపేతం, కొత్త కమిటీల నియామకంపై దృష్టి సారించారు.



## హైదరాబాద్‌లో ఇళ్ళ స్థలాలు ఉంటే

# ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్న మంత్రి

పెండింగ్ డబుల్ బెడ్రూం ఇళ్లు ఇచ్చేందుకు స్పెషల్ డ్రైవ్

జూన్ 2న ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత పంపిణీ ప్రారంభిస్తామని వెల్లడి.. విధివిధానాలను ఈ నెల 21న ఖరారు చేస్తామన్న మంత్రి

**హైదరాబాద్, మే 12 (నమస్తే ఉదయం)**

పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్లను లబ్ధిదారులకు ఇచ్చేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ నగరంలో స్థలాలు ఉన్నవారికి ఈ నెలాఖరులోపు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ళ రెండో రెండో విడత పంపిణీ ప్రారంభిస్తామని తెలిపారు.రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆదిలాబాద్‌లో ప్రారంభిస్తామని మంత్రి వెల్లడించారు. రెండో విడతకు సంబంధించిన విధివిధానాలను ఈ నెల 21న ఖరారు చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ళ కోసం స్థలాలను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్‌లో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కఠినంగా వ్యవహరిస్తామని మంత్రి తెలిపారు.

## ప్రత్యక్ష జనగణనకు ఒక్కో ఫ్యామిలీకి

# గంట సమయం!

ప్రతి కట్టడానికీ ప్రత్యేక నంబర్

జనగణనలో వివరాల ప్రత్యక్ష సేకరణ ప్రారంభం

స్వీయ గణనలో మొత్తం 5.20 లక్షల కుటుంబాల నమోదు

ఒక్క రోజే 1.50 లక్షల కుటుంబాల వివరాలు నమోదు చేసిన అధికారులు



# నీట్ పరీక్ష రద్దు

## కేసులో 13 మంది అరెస్ట్

**జైపూర్ మే 12 (నమస్తే ఉదయం)**

రాజస్థాన్ లోని సికార్‌లో నీట్ పేపర్ లీక కేసు వ్యవహారంలో 13 మందిని పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. వీరిని పోలీసులు విచారిస్తున్నారు. 'గెస్ పేపర్' పేరుతో మార్కెట్‌లోకి ఈ నీట్ ప్రశ్నాపత్రం వచ్చింది. ప్రభుత్వం నిర్వహించిన ప్రశ్నాపత్రంతో ఈ 'గెస్ పేపర్' 100 శాతం సరి పోలినట్లు అధికారులు గుర్తించారు. అలాగే మే 3వ తేదీన ఈ నీట్ పరీక్ష నిర్వహించగా అంతకు ముందే ఈ పరీక్ష పేపర్ లీక అయినట్లు అధికారులు ధృవీకరించారు. ఈ ప్రశ్నాపత్రం రూ. 20 వేల నుంచి రూ. 2 లక్షల వరకు విక్రయించినట్లు గుర్తించారు. కేరళలోని ఒక ఎంబీబీఎస్ విద్యార్థి వద్ద ఈ పేపర్ లీక అయినట్లు పోలీసులు కనుగొన్నారు. మే 1వ తేదీన సికార్‌లోని ..మిగతా 2లో



# బండి భగీరథ్ పోక్సో కేసు దర్యాప్తు వేగవంతం



నేడు మరోసారి బాలిక వాంగ్మూలం నమోదు

ఊపందుకున్న బండి భగీరథ్‌పై పోక్సో కేసు దర్యాప్తు

కేసు పర్యవేక్షణాధికారిగా కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్

**జైపూర్ మే 12 (నమస్తే ఉదయం)**

రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం రేపుతున్న కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసు దర్యాప్తును పోలీసులు వేగవంతం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి కేసు దర్యాప్తు స్థితిపై ఆరా తీసి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని డీజీపీని ఆదేశించారు. పోక్సో కావడంతో కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్‌కు కేసు బాధ్యతలు అప్పగించారు. కేసు దర్యాప్తుపై డీసీపీ రితిరాజ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. మైనర్ బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన కేసులో కేంద్రమంత్రి బండి సంజయ్ ..మిగతా 2లో

## తెలుగు రాష్ట్రాలకు తాగునీటి విడుదల

ముగిసిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశం

తెలంగాణ, ఏపీ తాగునీటి అవసరాల మేరకు నీటి విడుదలకు నిర్ణయం

శ్రీశైలం, సాగర్ నుంచి నీటి విడుదలకు కుదిరిన అంగీకారం

హైదరాబాద్, మే 12 (నమస్తే ఉదయం): తాగునీటి అవసరాల కోసం ఆంధ్రప్రదేశ్‌కు 10 టీఎంసీల, తెలంగాణకు 21 టీఎంసీల విడుదలకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) అనుమతించింది. హైదరాబాద్ జలసౌధ వేదికగా జరిగిన కేఆర్ఎంబీ త్రిసభ్య కమిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. తాగునీటి అవసరాల కోసం మే నెలాఖరు వరకు సాగర్ కుడి కాల్వ నుంచి 10 టీఎంసీలు ఇవ్వాలని ఏపీ ఇప్పటికే బోర్డును కోరింది. జూలై నెలాఖరు వరకు శ్రీశైలం నుంచి 5, సాగర్ నుంచి 13 టీఎంసీల నీరు ఇవ్వాలని తెలంగాణ కోరింది.

# ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహిస్తే కలెక్టర్లపైనా చర్యలు తప్పవు

మొదటి పేజీ తరువాయి...

లారీలను అందుబాటులోకి తీసుకురాని కాంట్రాక్టర్లను ఉపేక్షించవద్దని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అవసరమైతే అలాంటి వారిపై క్రిమినల్ కేసులు బుక్ చేయాలని ఆదేశించారు. ధాన్యం తరలింపునకు అవసరమైన వాహనాలను అందుబాటులో ఉండేలా చూడాలని రవాణా శాఖ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారుధాన్యం, మొక్కజోన్న కొనుగోలు సమస్య తీవ్రతను గుర్తించి జిల్లా కలెక్టర్లు సరైన చర్యలు తీసుకోవాల్సిందేనని సీఎం స్పష్టం చేశారు. ఈ విషయంలో ప్రతి అధికారి జవాబుదారీతనంతో వ్యవహరించాలని సూచించారు. ఈ పరిస్థితుల్లో నిర్లక్ష్యం వహిస్తే కలెక్టర్లపైనా చర్యలకూ ప్రభుత్వం వెనకాడదని హెచ్చరించారు. గిడ్డంగుల సమస్య ఉన్న ప్రాంతాల్లో అవసరానికి అనుగుణంగా తాత్కాలిక ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.

ధాన్యం సేకరణ సాఫీగా జరగాలి : సేకరించిన ధాన్యాన్ని తాత్కాలికంగా రైతు బజార్లు, ఫంక్షన్ హాల్స్‌కు తరలించాలని సీఎం సూచించారు. వెసులుబాటు ఆధారంగా అక్కడి నుంచి గోడౌన్స్‌కు తరలించేలా ప్రణాళికలు వేసుకోవాలన్నారు. మొక్కజొన్న పంట ఎక్కువగా వచ్చే జిల్లాల కలెక్టర్లు కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడా రైతులకు ఇబ్బందులు తలెత్తవద్దని



చెప్పారు. అవసరమైన చోట పోలీసుల సహాయం తీసుకుని కలెక్టర్లు ధాన్యం సేకరణ సాఫీగా జరిగేలా చూడాలని పేర్కొన్నారు. కొనుగోళ్లపై ఎప్పటికప్పుడు సీఎస్‌కు నివేదికలు పంపాలని తెలిపారు.

అకాల వర్షాలతో రైతులు నష్టపోకుండా ఉండేందుకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. అకాల వర్షాల సమయంలో కల్లాల వద్ద ధాన్యం తడవకుండా ఉండేందుకు అవసరమైన టార్పాలిన్లను రైతులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వాతావరణ శాఖ సూచనల ఆధారంగా ఎప్పటికప్పుడు రైతులను అప్రమత్తం చేసేందుకు మండల స్థాయిలో ఒక అధికారిని నియమించాలన్నారు. ధాన్యం లోడింగ్ లో జాప్యం జరగకుండా స్థానికంగా ఉన్న హమాలీలను గుర్తించి వారితో పని చేయించుకోవాలని సీఎం తెలిపారు. ధాన్యం లోడ్ చేసిన వెంటనే రైతులకు రశీదు అందేలా చర్యలు తీసుకోవాలని, అలా చేస్తే తాలు, తరుగు పేరుతో అక్రమాలు జరగకుండా చూడొచ్చని చెప్పారు.బాధ్యతాయుతంగా వ్యవహరించండి : కలెక్టర్లు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయని ఏ సమస్య వచ్చినా కలెక్టర్లు బాధ్యత తీసుకుని పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో కలెక్టర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. జిల్లాల్లో ఎక్కడ సమస్యలున్నా ప్రభుత్వం దృష్టికి తీసుకురావలని, ప్రభుత్వం సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన అన్ని సహాయ, సహకారాలను అందిస్తుందని తెలిపారు.

శంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. సరిహద్దు రాష్ట్రాల రైతులు కొంత మంది ధాన్యాన్ని తెలంగాణలో కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్నారని, దీంతో కొన్నిచోట్ల సమస్యలు తలెత్తుతున్నాయని మంత్రి అభిప్రాయపడ్డారు. సరిహద్దు రాష్ట్రాల రైతులు ధాన్యం తీసుకురాకుండా సంబంధిత జిల్లా కలెక్టర్లు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ నెలాఖరులోగా ధాన్యం సేకరణ ప్రక్రియను పూర్తి చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు.

# ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహిస్తే కలెక్టర్లపైనా చర్యలు తప్పవు

మొదటి పేజీ తరువాయి...

ధాన్యాన్ని తరలించేందుకు సరిపడా లారీలను అందుబాటులోకి తీసుకురాని కాంట్రాక్టర్లను ఉపేక్షించవద్దని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అవసరమైతే అలాంటి వారిపై క్రిమినల్ కేసులు బుక్ చేయాలని ఆదేశించారు. ధాన్యం తరలింపునకు అవసరమైన వాహనాలను అందుబాటులో ఉండేలా చూడాలని రవాణా శాఖ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు.ధాన్యం, మొక్కజోన్న కొనుగోలు సమస్య తీవ్రతను గుర్తించి జిల్లా కలెక్టర్లు సరైన చర్యలు తీసుకోవాల్సిందేనని సీఎం స్పష్టం చేశారు. ఈ విషయంలో ప్రతి అధికారి జవాబుదారీతనంతో వ్యవహరించాలని సూచించారు. ఈ పరిస్థితుల్లో నిర్లక్ష్యం వహిస్తే కలెక్టర్లపైనా చర్యలకూ ప్రభుత్వం వెనకాడదని హెచ్చరించారు. గిడ్డంగుల సమస్య ఉన్న ప్రాంతాల్లో అవసరానికి అనుగుణంగా తాత్కాలిక ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.

ధాన్యం సేకరణ సాఫీగా జరగాలి : సేకరించిన ధాన్యాన్ని తాత్కాలికంగా రైతు బజార్లు, ఫంక్షన్ హాల్స్‌కు తరలించాలని సీఎం సూచించారు. వెసులుబాటు ఆధారంగా అక్కడి నుంచి గోడౌన్స్‌కు తరలించేలా ప్రణాళికలు వేసుకోవాలన్నారు. మొక్కజొన్న పంట ఎక్కువగా వచ్చే జిల్లాల కలెక్టర్లు కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడా రైతులకు ఇబ్బందులు తలెత్తవద్దని చెప్పారు. అవసరమైన చోట పోలీసుల సహాయం తీసుకుని కలెక్టర్లు ధాన్యం సేకరణ సాఫీగా జరిగేలా చూడాలని పేర్కొన్నారు. కొనుగోళ్లపై ఎప్పటికప్పుడు సీఎస్‌కు నివేదికలు పంపాలని తెలిపారు.

అకాల వర్షాలతో రైతులు నష్టపోకుండా ఉండేందుకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. అకాల వర్షాల సమయంలో కల్లాల వద్ద ధాన్యం తడవకుండా ఉండేందుకు అవసరమైన టార్పాలిన్లను రైతులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వాతావరణ శాఖ సూచనల ఆధారంగా ఎప్పటికప్పుడు రైతులను అప్రమత్తం చేసేందుకు మండల స్థాయిలో ఒక అధికారిని నియమించాలన్నారు. ధాన్యం లోడింగ్ లో జాప్యం జరగకుండా స్థానికంగా ఉన్న హమాలీలను గుర్తించి వారితో పని చేయించుకోవాలని సీఎం తెలిపారు. ధాన్యం లోడ్ చేసిన వెంటనే రైతులకు రశీదు అందేలా చర్యలు తీసుకోవాలని, అలా చేస్తే తాలు, తరుగు పేరుతో అక్రమాలు జరగకుండా చూడొచ్చని చెప్పారు.

బాధ్యతాయుతంగా వ్యవహరించండి : కలెక్టర్లు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయని ఏ సమస్య వచ్చినా కలెక్టర్లు బాధ్యత తీసుకుని పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో కలెక్టర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. జిల్లాల్లో ఎక్కడ సమస్యలున్నా ప్రభుత్వం దృష్టికి తీసుకురావలని, ప్రభుత్వం సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన అన్ని సహాయ, సహకారాలను అందిస్తుందని తెలిపారు.

# బండి భగీరథ్ పోక్సో కేసు దర్యాప్తు వేగవంతం

మొదటి పేజీ తరువాయి...

కుమారుడిపై నమోదైన పోక్సో కేసు దర్యాప్తు ఊపందుకుంది. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో పర్యవేక్షణాధికారిగా నియమితులైన కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ కేసు దర్యాప్తును వేగవంతం చేశారు. ముందుగా కేసు నమోదైన పేట్ బషీరాబాద్ ఠాణాకు వెళ్లిన డీసీపీ, కేసు దర్యాప్తు స్థితిని తెలుసుకున్నారు. ఉన్నతాధికారులతో సమావేశమై ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైన వివరాల గురించి ఆరా తీశారు. కేసు నమోదు సమయంలో బాధిత బాలిక ఇచ్చిన వాంగ్మూలాన్ని పరిశీలించారుతల్లి ఫిర్యాదులో ఏముందంటే? : బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదును సైతం డీసీపీ రితిరాజ్ పరిశీలించారు. 17 ఏళ్ల బాలికను బండి భగీరథ్ లైంగికంగా వేధించడం, అసభ్యంగా ప్రవర్తించడం, బెదిరించడం, నేరపూరిత కుట్రకు పాల్పడ్డాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ కుమార్తెకు ఇష్టం లేకున్నా ఫామ్‌హౌస్, ప్రైవేటు అపార్ట్‌మెంట్లకు రావాలని భగీరథ్ బలవంతం చేసినట్లు ఫిర్యాదులో తెలిపారు. పోక్సో కేసు పెట్టడంతో ఇరువురి మధ్య సయోధ్య కోసం మధ్యవర్తి ద్వారా బండి సంజయ్‌తో సమావేశం ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ వ్యవహారాన్ని ఇంతటితో ముగించేలా రాజీపడాలని బండి భగీరథ్ ఒత్తిడి చేసినట్లు బాధితురాలి తల్లి ఫిర్యాదులో పేర్కొన్నారు.బాధ్యతలు మహిళా అధికారికి అప్పగించాలని ఆదేశాలు : రాజకీయంగా దుమారం రేపిన కేసు దర్యాప్తు పురోగతిని సమీక్షించేందుకు స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంగంలోకి దిగారు. డీజీపీ సీవీ ఆనంద్‌ను పిలిపించి కేసు వివరాలు తెలుసుకున్నారు. ఈ నెల 8న బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదయిందని, ప్రధాని మోదీ హైదరాబాద్ పర్యటనలో పోలీసులు నిమగ్నం కావడంతో దర్యాప్తు ఆలస్యమైందని డీజీపీ సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. కేసు దర్యాప్తులో అలసత్వం వహించకుండా, పారదర్శకంగా విచారణ జరపాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. కేసు పర్యవేక్షణ బాధ్యతలు మహిళా అధికారికి అప్పగించాలని డీజీపీకి ఆదేశించారు. దీంతో కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్‌కు కేసు బాధ్యతలు అప్పగిస్తూ సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేశ్ ఉత్తర్వులు జారీ చేశారు.

మరోసారి విచారణ చేసి వాంగ్మూలం నమోదు : కేసు దర్యాప్తులో అనుసరించాల్సిన వ్యూహాలపై డీసీపీ రితిరాజ్ ఉన్నతాధికారులకు దిశానిర్దేశం చేశారు. బాధితురాలిపై అసభ్యంగా ప్రవర్తించిన ప్రాంతాల్లో సీసీ ఫుటేజ్‌తో పాటు ఆ సమయంలో వారితో ఉన్న ఇతరుల వివరాలను సేకరించాలని పేర్కొన్నారు. ఇవాళ బాలికను మరోసారి విచారించి వాంగ్మూలం నమోదు చేస్తామని తెలిపారు. ఇప్పటికే కేసు దర్యాప్తునకు కార్యాచరణ సిద్ధం చేశామన్న డీసీపీ, సాధ్యమైనంత త్వరగా కేసును పూర్తి చేస్తామని వెల్లడించారు. బాధితురాలికి సరైన న్యాయం అందించాల్సిన బాధ్యత తమపై ఉందని డీసీపీ రితిరాజ్ స్పష్టం చేశారు. ఇవాళ బాలిక ఇచ్చే వాంగ్మూలానికి తగ్గట్టుగా ఇప్పటికే నమోదైన సెక్షన్లలో మార్పులు చేయడం కానీ, అవసరమైతే అదనపు సెక్షన్లు జోడించడం కానీ పోలీసులు చేయనున్నారు.

'పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఒక ఎఫ్ఐఆర్ రిజిస్టర్ అయింది. ఈ కేసును విచారించడానికి ఇవాళే నాకు అర్డర్స్ వచ్చాయి. ఇప్పటివరకు ఎంతవరకు దర్యాప్తు జరిగింది? ఇంకా తదుపరిగా ఏం చేయాలనే దానిపై మేము మాట్లాడి ఒక స్టేట్ ఆఫ్ యాక్షన్ ప్లాన్ చేశాము. బాధితురాలిని ఇంతకుముందే విచారించాము. మరిన్ని వివరాల కోసం నేడు మరోసారి విచారిస్తాం" – రితిరాజ్, కూకట్‌పల్లి డీసీపీ



## ప్రత్యక్ష జనగణనకు ఒక్కో ఫ్యామిలీకి

# గంట సమయం!

**ప్రతి కట్టడానికీ ప్రత్యేక నంబర్**

**జనగణనలో వివరాల ప్రత్యక్ష సేకరణ ప్రారంభం**

**స్వీయ గణనలో మొత్తం 5.20 లక్షల కుటుంబాల నమోదు**

**ఒక్క రోజే 1.50 లక్షల కుటుంబాల వివరాలు నమోదు చేసిన అధికారులు**

**హైదరాబాద్, మే 12 (నమస్తే ఉదయం)**

తెలంగాణ రాష్ట్రంలో జనాభా 3.86 కోట్ల వరకు ఉంటుందని జనాభా లెక్కల విభాగం ప్రాథమికంగా అంచనా వేసింది. దీన్నే ప్రాతిపదికగా తీసుకుని జనాభా లెక్కల సేకరణ మొదటి దశ కార్యక్రమంలో భాగంగా ప్రత్యక్షంగా ఇంటింటి వివరాల నమోదు సోమవారం ప్రారంభమైంది. ఈ జనాభా లెక్కలు జూన్ 9వ తేదీ వరకు ప్రతి ఇల్లు, కట్టడం, వాటిలో ఉన్న సౌకర్యాలు, కుటుంబ యజమాని పేరు, సెల్ నంబరును గణకులు సేకరిస్తారు. దీనిలో భాగంగా మే 11 నుంచి మూడు రోజుల పాటు ప్రతి గణకుడు తనకు కేటాయించిన ప్రాంతమంతా తిరిగి ప్రతి కట్టడం గోడపై జనగణన నంబరు వేయాలి.

మూడు రోజుల తర్వాత మళ్లీ ప్రతి ఇంటికీ వెళ్లి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి. గత నెల 26 నుంచి ఈ నెల 10 వరకు స్వీయగణనకు కేంద్రం అవకాశం కల్పించింది. కానీ దీనిలో కేవలం 5.20 లక్షల కుటుంబాలే నమోదు చేసుకున్నాయి. విశేషమేంటంటే మే 10వ తేదీన ఒక్కరోజే 1.50 లక్షల కుటుంబాలు స్పందించి వివరాలు నమోదు చేశాయని జనాభా లెక్కల సేకరణ అధికారులు పేర్కొన్నారు.

స్వీయగణనలో అంతంతమాత్రంగానే నమోదు : ఎంతో కీలకమైన జనాభా లెక్కల సేకరణలో స్వయంగా భాగస్వామ్యం పంచుకునేందుకు రాష్ట్ర ప్రజల్లో ఆసక్తి తక్కువగానే కనిపించింది. రాష్ట్రంలో ఏప్రిల్ 26న ప్రారంభమైన స్వీయగణన (వ్యక్తిగత నమోదు/ సెల్ఫ్ ఎన్యూమరేషన్–ఎన్ఈ) ప్రక్రియ మే 10వ తేదీన ముగిసింది. అయితే ఈ నెల 9 వరకు 3.70 లక్షల కుటుంబాలు తమ వివరాలను సొంతంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయగా, చివరి రోజు ముగిసేసరికి ఆ సంఖ్య 5.20 లక్షలకు చేరింది. దేశవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్, హరియాణా, మధ్యప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ ఇలా తదితర రాష్ట్రాల్లో ఎస్ఈలో 85 లక్షల కుటుంబాలు సొంతంగా వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశాయి.

తెలంగాణ జనాభా సుమారు 3.60 కోట్లకు పైగా ఉంటుందని, దానిలో కుటుంబాల సంఖ్య 1.30 కోట్లని అనధికారిక అంచనా. వీరిలో పది శాతం కుటుంబాలైనా సొంతంగా వివరాలను నమోదు చేస్తాయని వేసిన అధికారుల అంచనాలు నెరవేరలేదు. ఎస్ఈ ప్రక్రియ స్వచ్ఛందమని ప్రకటించడంతో 97 శాతం మంది ఈ జనాభా లెక్కలను సీరియస్‌గా తీసుకోలేదని అధికారులు భావిస్తున్నారు.

రాష్ట్రంలో 10 లక్షల మంది ఐటీ ఉద్యోగులున్నా : తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 10 లక్షల మంది ఐటీ ఉద్యోగులున్నారు. వారిలో సగం వరకైనా ఆన్‌లైన్‌లో వివరాలను నమోదు చేయకపోవడంపై కేంద్ర జనాభా లెక్కల విభాగం ఆశ్చర్యం వ్యక్తం చేస్తోంది. ఇక ఐటీ రంగ ఉద్యోగుల్లో ఎక్కువ శాతం మంది రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలోకి వచ్చే హైదరాబాద్ నగర ప్రాంతాల్లోనే పని చేస్తున్నారు. కానీ ఈ రెండు జిల్లాల్లో 76 వేల మంది మాత్రమే ఆన్‌లైన్‌లో తమ కుటుంబ వివరాలను నమోదు చేశారు. ఇక అత్యధికంగా మేడ్చల్ జిల్లాలో 42,982, అత్యల్పంగా ములుగులో 1,556 కుటుంబాలు మాత్రమే వివరాలను నమోదు చేశాయి. ఇక రాష్ట్రంలోని ఐదు జిల్లాల్లో కనీసం 5 వేల కుటుంబాలు కూడా ముందుకు రాలేదు.

జూన్ 9వ తేదీ వరకు : ఇంట్లో ఉన్న సౌకర్యాలు, గ్రామ, మండల, జిల్లా వివరాలను ప్రత్యక్షంగా పరిశీలించి నమోదు చేసేందుకు ఈ నెల 11వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు జనగణకులు ఇంటింటికీ రానున్నారు. ఈ జనగణకు ఒక్కో కుటుంబం వద్ద దాదాపు గంట నుంచి రెండు గంటలకుపైగా సమయం పడుతుంది.

# నీట్ పరీక్ష రద్దు

స్నేహితుడితో ఎంబీబీఎస్ విద్యార్థి ఈ ప్రశ్నాపత్రం పంచుకున్నట్లు తెలుస్తుంది. ఆ తర్వాత కోచింగ్ సెంటర్లు, అభ్యర్థులకు ఈ పేపర్ లీక అయినట్లు సమాచారం.నైల పరీక్షల్లో అసలు ప్రశ్నాపత్రంలోని 140 ప్రశ్నలు సరి పోలాయి. ఈ 140 ప్రశ్నలు సోషల్ వీరిడియాలో విస్తృతంగా వైరలయ్యాయి. ఈ విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ఈ పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ పరీక్ష నిర్వహించే తేదీలు త్వరలో ప్రకటిస్తామని వెల్లడించింది.

# పటాన్ చెరులో భారీ అగ్నిప్రమాదం

**శ్రీరాం ఫైనాన్స్ వాహనాలు అగ్నికి ఆహుతి**

**సుమారు రెండు కోట్ల రూపాయల ఆస్తి నష్టం**

**పటాన్ చెరు,మే 12( నమస్తే ఉదయం):**

ప్రముఖ ఫైనాన్స్ కంపెనీ శ్రీరాం ఫైనాన్స్ కంపెనీ స్వాదీన పరుచుకున్న వాహనాలు నిలుపుదల చేసే స్థలంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగి భారీ అగ్నిప్రమాదం సంభవించింది. పటాన్ చెరు శివారు ప్రాంతంలో మంగళవారం జరిగిన ఈ ప్రమాదంలో ఐదు టిప్పర్లు,ఐదు కార్లు, నాలుగు ఆటోలు దగ్ధం అయ్యాయి. మరికొన్ని వాహనాలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఈ ప్రమాదంలో పెద్ద మొత్తంలో ఆస్తి నష్టం వాటిల్లినప్పట్టికీ, ప్రాణనష్టం జరగక పోవటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. మంటలను ఆర్పడానికి అగ్ని మాపక శకటాలు సకాలంలో చేరుకోవడంతో మంటలు అదుపులోకి వచ్చాయి.

**అగ్ని ప్రమాదంపై అనుమానాలు**

శ్రీరాం ఫైనాన్స్ వాహనాలు నిలుపుదల చేసే స్థలంలో అకస్మాత్తుగా అగ్ని ప్రమాదం జరగడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బహిరంగ



ప్రదేశంలో మంటలు వ్యాపించడంపై స్థానికులు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ఈ ప్రమాదం ఉద్దేశ్యపూర్వకంగా తగలబెట్టిన విధంగా ఉందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్రోహ చర్య అనుకునే అవకాశం లేదని, షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాపించాయని చెబుతున్నా నమ్మశక్యంగా లేదని ఘటన గురించి స్థానికుల అభిప్రాయం. లోగుట్టు పెరుమాళ్ళకే ఎరుక అన్నట్లు వాస్తవం ఆ భగవంతుడికే తెలియాలి.


## 7వ వార్డు పిల్లిగుండ్ల కాలనీలో నిర్మించుకున్న

# మున్సిపల్ అధికారులు ఇంటి నెంబర్ కేటాయించాలి

**మున్సిపాలిటీ అధికారులకు పట్టనీ పిల్లిగుండ్ల కాలనీ ప్రజల ఆవేదన**

**గద్వాల జిల్లా ప్రతినిధి,మే12 (నమస్తే ఉదయం)**

గద్వాల పట్టణం లోని 7వ వార్డు పిల్లిగుండ్ల కాలనీలో నిర్మించుకున్న గృహాలను తక్షణమే మున్సిపల్ ఆన్‌లైన్ రికార్డుల్లో నమోదు చేసి ఇంటి నెంబర్లు కేటాయించాలని కాలనీవాసులు కోరుతున్నారు. పిల్లిగుండ్ల కాలనీలో ఇప్పటికే దాదాపు 500కు పైగా గృహాలు పూర్తిగా నిర్మించుకొని ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా నివాసం ఉంటున్నప్పటికీ, ఇప్పటి వరకు ఆయా గృహాలను మున్సిపల్ అధికారుల ద్వారా ఆన్‌లైన్ రికార్డుల్లో నమోదు చేయకపోవడం, ఇంటి నెంబర్లు కేటాయించకపోవడం స్థానిక ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది.ఇంటి నెంబర్లు లేకపోవడం వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందడంలో, బ్యాంకు సేవలు వినియోగించుకోవడంలో, ఆధార్ చిరునామా మార్పులు చేయించుకోవడంలో, విద్యుత్ మరియు తాగునీటి కనెక్షన్లు పొందడంలో ప్రజలు అనేక



సమస్యలను ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా అత్యవసర సేవలు కూడా కాలనీలోని ఇళ్లను గుర్తించడంలో ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు నివాసం ఉంటున్నప్పటికీ, తమ గృహాలకు అధికారిక మున్సిపల్ గుర్తింపు లేకపోవడం బాధాకరమని వారు చెబుతున్నారు. ఇంటి నెంబర్లు లేకపోవడంతో ఇంటి పన్నులు కూడా చెల్లించలేకపోతున్నామని, భవిష్యత్తులో మరిన్ని పరిపాలనా సమస్యలు తలెత్తే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.ఈ నేపథ్యంలో గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, గద్వాల మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు మరియు 7వ వార్డు కౌన్సిలర్ తక్షణమే స్పందించి పిల్లిగుండ్ల కాలనీలో నిర్మించుకున్న అన్ని గృహాలను వెంటనే మున్సిపల్ రికార్డుల్లో ఆన్‌లైన్‌లో నమోదు చేసి, ప్రతి ఇంటికి ప్రత్యేక ఇంటి నెంబర్లు కేటాయించాలని, ఇంటి పన్నులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు. అలాగే పిల్లిగుండ్ల కాలనీకి పూర్తి స్థాయి మున్సిపల్ గుర్తింపు కల్పించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి, తక్షణ చర్యలు చేపట్టి పిల్లిగుండ్ల కాలనీలోని గృహాలను మున్సిపల్ ఆన్‌లైన్ రికార్డుల్లో నమోదు చేసి ఇంటి నెంబర్లు కేటాయించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కాలనీ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. అంతేగాక నేటి నుండి ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న జనగణన లో పెల్లి గుండ్ల కాలనీవాసులు నమోదు చేసుకునే అర్హత లేదా అని కాలనీ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# గంజాయి సేవించినా, అమ్మకాలు జరిపినా కఠిన చర్యలు తీసుకుంటాం



వివరాలు వెల్లడిస్తున్న రాజేంద్రనగర్ డీసీపీ ఎస్ శ్రీనివాస్



పోలీసులు అరెస్ట్ చేసిన యువకులు

## డీసీపీ ఎస్ శ్రీనివాస్

**బుద్వేల్, మే 12 (నమస్తే ఉదయం)**

రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలో గంజాయి విక్రయించినా, సేవిం చినా కఠిన చర్యలు తీసుకుంటామని రాజేంద్రనగర్ డీసీపీ ఎస్ శ్రీనివాస్ హెచ్చరించారు. మంగళవారం అత్తా పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆయన విలేకరుల తో మాట్లాడారు. శివరాంపల్లి ప్రాంతానికి చెందిన కొంగళ్ల ప్రశాంత్, మిట్ట జగదీశ్ అనే యువకులు లంగర్ హౌజ్ కు చెందిన మహ్మద్ హుస్సేన్ అలియాస్ వసీం (24) కు ఇటీవల గంజాయి తీసుకురావాలని చెప్పి రూ.700లు ఇచ్చారని తెలిపారు. అతను గంజాయి తీసుకురాకపోవడంతో తరచు ఫోన్లు చేయగా ఈ నెల 9వ తేదీన పిల్లర్ నెంబర్ 223 వద్ద గల ఖుషీ ఫంక్షన్ హాల్ వద్దకు వచ్చిన మహ్మద్ హుస్సేన్ పై దాడి చేసి గాయపరిచారన్నారు. అంతటితో ఆగకుండ వ్యవసాయ విశ్వవిద్యాలయం వద్దకు తీసుకెళ్లి మరో ఎనిమిది మందితో కలసి గాయపరిచారన్నారు. ఈ ప్రమాదంలో హుస్సేన్ మరణించాడని తెలిపారు. ఈ కేసులో ఇప్పటి వరకు తొమ్మిది మందిని అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు.

**గంజాయి సేవించినా, విక్రయించిన ఉక్కుపాదం మోపుతాం :**

రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోకి వచ్చే ప్రాంతాలలో ఎవరైన గంజాయి విక్రయాలు చేసినా, సేవించినా వారిపై ఉక్కుపాదం మోపుతామని రాజేంద్రనగర్ డీసీపీ ఎస్ శ్రీనివాస్ హెచ్చరించారు. ఇక మీదట నిరం తర నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. యువత గంజాయి కి దూరంగా ఉండాలన్నారు. తల్లిదండ్రులు కూడా అనే వివరాలపై దృ తమ పిల్లలు ఎక్కడ తిరుగుతున్నారు... ఎంత రాత్రి వరకు బయట ఉంటున్నారు. అనే విషయం పై దృష్టి సారించాలన్నారు.

# నేడు లక్ష్మీగూడ లో జరిగే అమ్మవారి విగ్రహ ప్రతిష్ట పూజలకు హాజరు కావాలి



మాజీ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి ని కలసి పూజలకు రావాలని కోరుతున్న బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు బండ రాజేష్ యాదవ్ తదితరులు




బి ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జీ పి కార్తీక్ రెడ్డి ని కలసి పూజలలో పాల్గొనాలని కోరుతున్న బి ఆర్ ఎస్ నాయకులు

**బుద్వేల్, మే 12 (నమస్తే ఉదయం)**

లక్ష్మీగూడ లో బుధవారం జరుగనున్న అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన పూజలకు రావాలని కోరుతు ఆలయ నిర్మాణ దాత మంగళవారం మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పి కార్తీక్ రెడ్డి లను కలసి ఆహ్వానం అందజేశారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండ రాజేశ్ యాదవ్ స్వంత భూమిలో నిర్మిం చిన అమ్మవారి ఆలయంలో బుధవారం విగ్రహ ప్రతిష్టాపన పూజలు జరుగనున్నాయని తెలిపారు. ఆ పూజలకు హాజరు కావాలని కోరారు. మాజీ మంత్రిని కలసిన వారిలో బండ రాజేశ్ యాదవ్ తో పాటు కాటేదాన్, మైలార్దేవుపల్లి డివిజన్ల బీఆర్ఎస్ అధ్యక్షులు ఎస్ వెంకటేశ్, గుమ్మడి కుమార్, సీనియర్ నాయకులు డి రమేశ్ ముదిరాజ్, నోముల రాము యాదవ్ లు ఉన్నారు.

# అధికారుల ద్వంద్వ నీతి.. సామాన్యుడిపై ప్రతాపం, బడా బాబులపై ఉదాసీనత!







## పెద్ద పెద్ద బిల్డింగ్ లను గాలికొద్దిలేసిన అధికారులు

**గద్వాల జిల్లా ప్రతినిధి,మే12(నమస్తే ఉదయం)**

గద్వాల పట్టణంలో జరుగుతున్న ఆక్రమణల తొలగింపు ప్రక్రియలో మున్సిపల్ అధికారుల పనితీరు విమర్శలకు దారితీస్తోంది. ఆక్రమణలు తొలగిస్తామని మార్కింగ్ వేసిన అధికారులు, క్షేత్రస్థాయిలో అమలుకు వచ్చేసరికి మాత్రం పక్షపాత ధోరణి ప్రదర్శిస్తున్నారని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు.మున్సిపల్ అధికారులు రోడ్డుకు ఇరువైపుల మార్కింగ్ వేసి, రోడ్డు వెడల్పులో భాగంగా ఏయే కట్టడాలు తొలగించాలో మార్కింగ్ వేసిన అధికారులు కూల్చివేతలు చేపట్టడంలో పక్షపాతం చూపిస్తున్నారు. బడాబాబుల కట్టడాలు జోలికి వెళ్లకపోవడం కేవలం చిరు వ్యాపారుల షాపులను తొలగించడం వివాదస్పద ంగా మారింది కేవలం చిరు వ్యాపారులు, ఫుట్పాత్ల పై ఉన్న చిన్నపాటి మెట్లను మాత్రమే తొలగిస్తూ అధికారులు ప్రతాపం చూపిస్తున్నారు. సామాన్యుల పొట్ట కొట్టడమే లక్ష్యంగా ఈ డ్రైవ్ సాగుతోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెద్ద భవనాలపై 'గాలి' వాటం: నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన పెద్ద పెద్ద వాణిజ్య సముదాయాలు, బహుళ అంతస్తుల భవనాల జోలికి వెళ్లేందుకు అధికారులు జంకుతున్నారు. మార్కింగ్లో భారీ బిల్డింగ్లు ఉన్నప్పటికీ, వాటిని గాలికొదిలేసి కేవలం పేదల కట్టడాలనే టార్గెట్ చేయడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.అధికారులు తమ పక్షపాత వైఖరిని వీడాలని, మార్కింగ్ వేసిన ప్రతి అంగుళం ఆక్రమణను నిష్పక్షపాతంగా తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలు అందరికీ ఒకేలా ఉండాలని, బడా బాబుల ఒత్తిళ్లకు తలొగ్గకుండా పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నారు. లేనిపక్షంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి, ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# అంజనేయ స్వామి ని దర్శించుకున్న మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి





బుద్వేల్ లో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న బీజేపీ నాయకులు తోకల శ్రీనివాస్ రెడ్డి

**బుద్వేల్, మే 12 (నమస్తే ఉదయం)**


బుద్వేల్ గ్రీన్ సిటీ పరిసర కాలనీలలో గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాలలో మంగళవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ హనుమాన్ జన్మదినోత్సవం సందర్భంగా స్థానిక భక్తులతో కలసి ఆయన పూజలలో పాల్గొన్నారు. ప్రజలందరు చల్లంగా ఉండాలని మొక్కులు చెల్లించుకున్నారు. దేవాలయాలలో జరిగిన భజన కార్యక్రమాలలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమంలో బుద్వేల్ కు చెందిన భక్తులు పాల్గొన్నారు.



అర్చన



శుభం



శ్రద్ధ



శ్రావణి

# ముగ్గురు పిల్లలతో ఇంటి నుంచి వెళ్లి పోయిన ఓ మహిళ

**బుద్వేల్, మే 12 (నమస్తే ఉదయం)**

18 సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్న భర్త ను వదిలి మ గ్గురు పిల్లలతో కలసి ఇంట్లో నుంచి వెళ్లిపోయిందో ఇల్లాలు. ఆమె సోదరుడు రాహుల్ లాబే అత్తాపూర్ పోలీసులకు తన అక్క ఇంటి నుంచి వెళ్లిపోయిందని, రాంబాగ్ కు చెందిన సదానంద్ అనే వ్యక్తిపై అనుమానాలు ఉన్నాయని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వివరాలను అత్తాపూర్ పోలీసులు మం గళవారం వెల్లడించారు. పాండురంగానగర్ కు చెందిన సుదర్శన్ మార్గ్ పవార్ తో 18 సంవత్సరాల క్రితం నర్సింగ్ రావు లాబే కుమార్తె అర్చన మార్గ్ పవార్ (35) వివాహం జరిగింది. వారికి ఒక కుమారుడు శుభం మార్గ్ పవార్ (14), శ్రద్ధ మార్గ్ పవార్ (9), శ్రావణి మార్గ్ పవార్ (7) లు సంతానం. హౌస్ కీపింగ్ పనులు చేసే అర్చన మార్గ్ పవార్ తన ముగ్గురు పిల్లలతో కలసి ఈ నెల 11న ఉదయం 10:30 గంటలకు ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. ఈ విషయాన్ని భర్త భావమరిది రాహుల్ లాబే కు సమాచారం ఇవ్వడంతో వారు ఆమె కోసం స్థానికంగా వెతికారు. అయినా ఫలితం లేకపోవడంతో అతా పూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమకు రాంబాగ్ కు చెందిన సదానంద్ అనే వ్యక్తిపై అనుమానాలు ఉన్నాయని ఫిర్యాదు లో పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకున్న అత్తాపూర్ ఇన్స్పెక్టర్ కె నాగేశ్వర్ రావు దర్యాప్తు చేస్తున్నారు.

# సీనియర్ సిటిజన్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత రవాణ సదుపాయం కల్పించాలి : బి శ్రీనివాస

**బుద్వేల్, మే 12 (నమస్తే ఉదయం)**




సీనియర్ సిటిజన్ల కోసం ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని బుద్వేల్ సాయి క్రిష్ణ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బి శ్రీనివాస ఓ ప్రకటన లో తెలిపారు. 60 సం వత్సరాలు దాటిన సీనియర్ సిటిజన్లు వయస్సు ప్రభావంతో ఎన్నో ఆనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. ఎనర్జీ లెవల్స్ తగ్గిపోవడం, కీళ్ల నొప్పులు, షుగర్, బీపీ, గుండె సంబందిత వ్యాధులు, చూపు తగ్గడం, నడవడంలో ఇబ్బందులు వచ్చి సమస్యలతో చాలా మంది బాధపడుతుంటారన్నారు. ఇలాంటి పరిస్థితులలో చిన్న చిన్న పనులకైన బయటకు వెళ్లాల్సి వస్తుందన్నారు. ఆసుపత్రులు, బ్యాం కులు, ప్రభుత్వ కార్యాలయాలు, మందుల దుకాణాలు, దేవాలయాలు వంటి అవసరాల కోసం ప్రయాణిం చడం వారికి భారంగా మారుతోందన్నారు. పెరుగుతున్న బస్సు చార్జీలు సీనియర్ సిటిజన్ల పై ఆర్థిక భారం పెంచుతున్నాయన్నారు. అందువల్ల కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు సీనియర్ సిటిజన్ల కోసం ప్రత్యేక సంక్షేమ పథకంగా ఫ్రీ బస్ సౌకర్యం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే మహిళలకు

కొన్ని రాష్ట్రాలలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అందిస్తున్నట్లే వృద్ధులకు కూడా ఉచిత రవాణ సదు పాయాన్ని కల్పించాలన్నారు. దీంతో వారు ఆసుపత్రులకు సులభంగా వెళ్లగలుగుతారన్నారు. ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. ఒంటరి తనం తగ్గి సామాజిక మెరుగుపడుతుందన్నారు. ఆరోగ్య పరీక్షలు, మందులు సమయానికి పొందగలుగుతారన్నారు. వృద్ధులు ఆత్మగౌరవంతో జీవించగలుగుతారన్నారు. కుటుంబ సభ్యులపై ప్రయాణభారం తగ్గుతుందన్నారు. ఈ విషయంలో ప్రభుత్వాలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని బి శ్రీనివాస తెలిపారు.

# నేటి నుంచి బుద్వేల్‌లో గల అత్తాపూర్ సర్కిల్ కార్యాలయంలో అందుబాటులో ఉండనున్న జోనల్ కమిషనర్

**బుద్వేల్, మే 12 (నమస్తే ఉదయం)**



సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

ఈ నెల 13 నుంచి బుద్వేల్ లో గల అత్తాపూర్ సర్కిల్ కార్యాలయం పై అంతస్థులో రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి అందుబాటులో ఉం డనున్నారు. బుద్వేల్ లో జోనల్ కమిషనర్ కార్యాలయం పునర్నిర్మాణం పనులు పూర్తవ్వడంతో ఆయన ఇక మీదట ఆ కార్యాలయంలో ప్రతి రోజు అందుబాటులో ఉండనున్నారని జీహెచ్ఎంసీ అధికారులు తెలి పారు.

# పీఎం శ్రీ శివరాంపల్లి పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరాలు

**బుద్వేల్, మే 12 (నమస్తే ఉదయం)**

పీఎం శ్రీ శివరాంపల్లి పాఠశాల యందు వేసవి శిక్షణ శిభిరాలను నిర్వహిస్తున్నట్లు రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ తెలిపారు. మంగళవారం ఆయన శివరాంపల్లి పాఠశాలలో వేసవి శిక్షణ శిభిరాలను ప్రారంభించారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో బాగంగా విద్యా వారోత్సవాలను ప్రారంభించుకుద

# నల్లాకు అక్రమంగా బిగించిన మోటార్లు స్వాధీనం చేసుకున్న జలమండలి విజిలెన్స్ అధికారులు

**హైదరాబాద్,మే12(నమస్తే ఉదయం)**



జలమండలి పైపులైనుకు నేరుగా విద్యుత్ మోటార్లు బిగించి నీటిని అక్రమంగా తోడుతున్న మోటార్లు సీజ్ చేసారు. మంగళవారం రోజున కూకట్‌పల్లి జోన్ పరిధిలోని డివిజన్-22, గాయత్రి నగర్ వార్డు పరిధిలో ఉన్న పార్వతి నగర్, ఇండోర్ స్టేడియం కాలనీలలో నల్లాకు బిగించిన మోటార్లును విజిలెన్సు అధికారులు నీటి సరఫరా సమయంలో పర్యటించి పైపులైనుకు అక్రమంగా బిగించిన 18 మోటార్లను స్వాధీనం చేసుకున్నారు.ఎవరైనా వినియోగదారులు ఇలా తమ నల్లాలకు మోటార్లు బిగించి పట్టుబడితే.. వారిపై జలమండలి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు మోటార్లు సీజ్ చేస్తారు. రెండోసారి మోటార్లు బిగిస్తే రూ.5 వేలు జరిమానా విధించి కేసులు నమోదు చేస్తారు. వినియోగదారులెవరూ నల్లాకు మోటార్లు బిగించవద్దని జలమండలి విజ్ఞప్తి చేస్తోంది.ఒకవేళ తక్కువ ప్రెజర్ తో నీరు సరఫరా అయినా.. లేదా నీటి సరఫరాలో ఏవైనా ఇతర సమస్యలు తలెత్తినా.. తమకు దగ్గర్లోని సంబంధిత మేనేజర్, డీజీఎం, జీఎం అధికారులను సంప్రదించాలి. లేదా జలమండలి కస్టమర్ కేర్ నంబరు 155313 కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. వాటిపై తప్పకుండా తగిన చర్యలు తీసుకుని సమస్యల్ని పరిష్కరిస్తారు.

# అర్హులైన ప్రతి పేదవాడికి గృహ వసతి కల్పిస్తాం: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## ప్రభుత్వ స్థలాల్లో నిర్మించుకున్న పేదలకు పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలి: ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి






**మల్కాజిగిరి, మే 12(నమస్తే ఉదయం)**

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ అంశాలపై హిమాయత్‌నగర్‌లోని తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ కాన్ఫరెన్స్ హాల్లో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమీక్షా సమావేశానికి మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మల్కాజ్‌గిరి నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి తక్షణ పరిష్కార చర్యలు చేపట్టేలా అధికారులను కోరారు. అల్వాల్ మండలంలోని సర్వే నంబర్లు 582, 583లో 22గూ నిషేధిత జాబితాలో ఉన్న భూముల్లో కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ అక్రమ రిజిస్ట్రేషన్లు కొనసాగుతున్నాయని, 30-40 సంవత్సరాలుగా నివసిస్తున్న వడ్డెర కులస్తులకు నోటీసులు జారీ చేస్తున్నారని ఎమ్మెల్యే వివరించారు. దీనిపై వెంటనే స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లిసంబంధిత సబ్ రిజిస్ట్రార్‌ను సస్పెండ్ చేయాలని, ఇటీవల జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్లను రద్దు చేయాలని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఆ ప్రాంత ఆ ప్రాంత ప్రజలైన వడ్డెర కులస్తులు అంగీకరిస్తే అదే ప్రాంతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టి కేటాయిస్తామని తెలిపారు. అల్వాల్‌లోని భూదాన్ భూమి సర్వే నంబర్ 537లో భూమిని ప్రైవేట్ వ్యక్తులు ఇసుక దందా , బస్సుల పార్కింగ్ కోసం వినియోగిస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొనగా, వెంటనే చర్యలు తీసుకోవాలని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్‌కు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. అల్వాల్‌లో ఫైర్ స్టేషన్ నిర్మాణానికి అనుమతులు ఉన్నప్పటికీ కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు కోర్టులో స్టే తీసుకువచ్చి పనులను నిలిపివేశారని, అదే గ్రామకంఠం భూమిలో ఇంటి నిర్మాణాలకు మాత్రం అనుమతులు ఇస్తున్నారని ఎమ్మెల్యే ప్రస్తావించారు. దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌ను మంత్రి ఆదేశించారు. మౌలాలిలోని యునాని, ఆయుష్ ఆసుపత్రి సమీపంలో సుమారు 1000 గజాల స్థలాన్ని యు పి హెచ్ సి నిర్మాణం కోసం కేటాయించాలని ఎమ్మెల్యే కోరగా, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ , జిల్లా కలెక్టర్ సమన్వయంతో పరిశీలించి చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. కౌకూర్ ప్రాంతంలోని రాజీవ్ గృహకల్ప నివాస సముదాయంలో అనర్హులు నివసిస్తే విచారణ జరిపి ఖాళీ చేయించి అర్హులైన పేదలకు కేటాయించాలని, అక్కడ తాగునీరు , మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యే కోరారు. దీనిపై జలమండలి ఎండీ, గృహ నిర్మాణ సంస్థ ఎండీ , సంబంధిత శాఖలతో జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించి ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

నేరేడ్‌మెట్, సీబీఎన్ కాలనీ, కౌకూర్ ప్రాంతాల్లో వాంబే గృహాలు శిథిలావస్థలో ఉన్నాయని ఎమ్మెల్యే పేర్కొనగా, నివాసితులు అంగీకరిస్తే వారికి పొజిషన్ సర్టిఫికెట్లు జారీ చేసి పునర్నిర్మాణం చేపడతామని మంత్రి హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రజాపాలన దరఖాస్తుల్లో మార్పులు చేసుకునేందుకు డిప్యూటీ కమిషనర్లకు లాగిన్ సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే సూచించారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించే అవకాశం ఉండగా ఇప్పటివరకు కేవలం 1622 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారని, అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో నిర్మాణంలో అసంపూర్ణంగా ఉన్న 6399 డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను మ్యాపింగ్ చేసి, అల్వాల్ , మల్కాజ్‌గిరి ప్రాంతాలకు చెందిన అర్హులైన పేదలకు జవహర్‌నగర్‌లో జూన్ నాటికి పూర్తి చేసి లాటరీ విధానంలో కేటాయింపులు చేపట్టనున్నట్లు సమావేశంలో వెల్లడించారు. గతంలో మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో ఒక్క డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కూడా నిర్మించలేదని, ప్రస్తుతం ప్రభుత్వం మల్కాజ్‌గిరి నియోజకవర్గానికి అధిక సంఖ్యలో ఇండ్లు కేటాయించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. అల్వాల్‌లో అనుకూలంగా ఉన్న స్థలంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నిర్మించాలని వినతిపత్రం సమర్పించగా, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ , పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీలు పట్నం మహేందర్ రెడ్డి, చామకూర మల్లారెడ్డి, బండారి లక్ష్మారెడ్డి,



ఎస్ ఐ ఆర్ పై సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న అదన కలెక్టర్ మధు మోహన్

# ఎస్ఐఆర్ ప్రాధాన్యతను తెలుసుకోవాలి

### అదనపు కలెక్టరు మధుమోహన్

**గద్వాల జిల్లా ప్రతినిధి, మే 12 (నమస్తే ఉదయం)**

**ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) తో ఓటరు జాబితాలో తప్పులు లేకుండా సమగ్రంగా రూపొందించవచ్చని, దీని ప్రాధాన్యతను సంబంధిత అధికారులు తెలుసుకోవాలని అదనపు కలెక్టరు మధుమోహన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై గద్వాల మండలం, మున్సిపాలిటీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదరణ కలెక్టర్ మధు మోహన్ మాట్లాడుతూ...గద్వాలలో ఎస్ఐ ఆర్ ప్రక్రియ చాలా తక్కువ శాతం కావడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బూత్ లెవెల్ అధికారులు తమ పోలింగ్ స్టేషన్ల పరిధిలో మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం కావడానికి సూపర్వైజర్ల సహకారం తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం అధికారి మంజుల, గద్వాల తహసిల్దార్ హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.**



హనుమాన్ జయంతి పురస్కరించుకుని నిర్వహించిన బైక్ ర్యాలీ జండా ఊపి ప్రారంభిస్తున్న బీజేపీ అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్..

# వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు.. శేరిలింగంపల్లిలో ఆధ్యాత్మిక చైతన్యం

### మసీద్ బండ, శ్రీరామ్ నగర్ ఆలయాల్లో రవికుమార్ యాదవ్ ప్రత్యేక పూజలు.. అట్టహాసంగా ప్రారంభమైన బైక్ ర్యాలీ

**శేరిలింగంపల్లి : మే 12, (నమస్తే ఉదయం)**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా హనుమాన్ జయంతి వేడుకలు అంబరాన్నంటాయి. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇంచార్జి రవికుమార్ యాదవ్ పాల్గొని సందడి చేశారు. మసీద్ బండ, శ్రీరామ్ నగర్ కాలనీలలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయాలను సందర్శించిన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీరామ్ నగర్ కాలనీలో 'హనుమాన్ యూత్' ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ బైక్ ర్యాలీని రవికుమార్ యాదవ్ జెండా ఊపి ప్రారంభించారు. జై శ్రీరామ్.. జై హనుమాన్ నినాదాలతో ఆ ప్రాంతం మార్మోగింది. యువత అత్యుత్సాహంతో పాల్గొన్న ఈ ర్యాలీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈసందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ హనుమాన్ జయంతి మన సంస్కృతి, సంప్రదాయాలకు గొప్ప ప్రతీక. భక్తికి, విధేయతకు మారుపేరైన ఆంజనేయ స్వామి యువతకు స్ఫూర్తిప్రదాత అన్నారు. యువత ధర్మ పరిరక్షణతో పాటు సేవా భావంతో సమాజ హితం కోసం ముందుకు సాగాలి. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, దేశభక్తిని పెంపొందిస్తాయని చెప్పారు. బైక్ ర్యాలీని విజయవంతంగా నిర్వహించిన హనుమాన్ యూత్ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. స్వామివారి కృపతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ ఆధ్యాత్మిక ఉత్సవాల్లో ఓబుల్ రెడ్డి, అనంత రెడ్డి, ఎల్లా రెడ్డి, విజయ్ కుమార్, సాయి మరియు పెద్ద సంఖ్యలో భక్తులు, హనుమాన్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# చిరుదీపం వెలుగులో సేవానిరతి.. 'నైటింగేల్' బాటలో నేటి నర్సమ్మలు!

### ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం. 80 మంది నర్సులకు 'ఫ్లోరెన్స్ నైటింగేల్' పురస్కారాలు

### కనిపించే దేవుళ్లు వైద్యులైతే.. కాపాడే దేవతలు నర్సులే ప్రముఖుల ప్రశంసలు

**శేరిలింగంపల్లి, మే 12, (నమస్తే ఉదయం)**

మానవ సేవయే మాధవ సేవగా భావించి, రోగుల ప్రాణాలను కాపాడటంలో నర్సులు పోషిస్తున్న పాత్ర వెలకట్టలేనిదని పలువురు ప్రముఖులు కొనియాడారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా లింగంపల్లిలోని పద్మా అపార్ట్‌మెంట్‌లో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆధునిక నర్సింగ్ వ్యవస్థాపకురాలు ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ ఏడాది 'మన నర్సులు మన భవిష్యత్తు - సాధికారులైన నర్సులు మన ప్రాణాలను కాపాడతారు అనే నినాదంతో ఈ వేడుకలు జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీహెచ్ఇఎల్ జనరల్ హాస్పిటల్ డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్. పుట్టరాజు అతిథులు సత్యసాయి సేవాసమితీ కన్వీనర్ డాక్టర్ బీసీ. రామన్న,సోషల్ వర్కర్ ఈ. దేవానంద్ యాదవ్ మాట్లాడుతూ... నర్సింగ్ వృత్తిలోని గొప్పతనాన్ని వివరించారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ సంపన్న కుటుంబంలో పుట్టినా, రోగుల సేవ కోసం ప్రాణాలకు తెగించి క్రీమియా యుద్ధంలో సైనికులకు సేవలు అందించారన్నారు. ఆమె చూపిన బాటలోనే నేటి నర్సులు పయనించాలన్నారు. నర్సు అంటే నోబుల్ (మహోన్నత), అండర్ స్టాండింగ్ (అవగాహన), రెస్పాన్సిబిలిటీ (బాధ్యత), సింపతీ (సానుభూతి), ఎఫీషియంట్ (సమర్థత). ఈ ఐదు గుణాలు కలిగిన వారే నిజమైన నర్సులు అన్నారు. 1859లో విక్టోరియా రాణి నియమించిన కమిషన్ ద్వారా భారతదేశంలో శానిటరీ విభాగం ఏర్పాటుకు నైటింగేల్ చేసిన సూచనలే కారణమని, తద్వారా మన దేశంలో మరణాల రేటు తగ్గిందని వారు గుర్తుచేశారు. సేవా దృక్పథంతో పనిచేస్తున్న నిమ్స్, ఉస్మానియా, కొండాపూర్ జిల్లా ఆసుపత్రి, పటాన్‌చెరు ఏరియా హాస్పిటల్, బీహెచ్ఇఎల్, హెచ్ సియు హెల్త్ సెంటర్ తదితర ప్రభుత్వ ఆసుపత్రులకు చెందిన 80 మంది నర్సులను గుర్తించి వారికి 'ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డు' అందజేశారు. నర్సులను జ్ఞాపిక, పగిడిలతో ఘనంగా సత్కరించారు. అనంతరం, రోగులకు మరింత అంకితభావంతో సేవలందిస్తామని నర్సుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి ఈ. దేవానంద్ యాదవ్ సహకారం అందించగా. నందూరి వెంకటేశ్వర రాజు, అమ్మయ్య చౌదరి, శివరామకృష్ణ, జీ.వీ. రావు, సత్యనారాయణ, వాణి సాంబశివరావు, విజయలక్ష్మి, విష్ణుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



నర్సులను సన్మానిస్తున్న నిర్వహకులు



సమావేశానికి హాజరైన నర్సులు



# రెండవసారి సీఎం కానున్న అస్సాం సీఎం హేమంత్ బిస్వాశర్మ కు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర బిజెపి నాయకులు బొక్క బాల్ రెడ్డి

**రాజేంద్రనగర్, మే 12(నమస్తే ఉదయం)**

అస్సాం సీఎంగా రెండవసారి విజయం సాధించిన హేమంత్ బిశ్వ శర్మ కు తెలంగాణ రాష్ట్ర బిజెపి నాయకులు బొక్క బాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. అస్సాంలో వరుసగా రెండో సారి విజయఢంకా మోగిస్తూ ప్రజల విశ్వాసాన్ని మరోసారి గెలుచుకున్న భారతీయ జనతా పార్టీకి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఆయన నాయకత్వంలో అస్సాం రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.



# శుభకార్యాలలో పాల్గొన్న వనపర్తి జిల్లా సీనియర్ నాయకులు మూలమల్ల భీమిరెడ్డి

**కొత్త కోట, మే 12(నమస్తే ఉదయం)**

కొత్తకోట మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన మార మోని మొగులమ్మ చంద్రమౌళి రామకృష్ణాపురం (కొత్తకోట మండలం) కూతురు పల్లవి (శిరీష) ప్రధానము లో పాల్గొనీ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన వనపర్తి జిల్లా సీనియర్ నాయకులు మూలమల్ల భీమిరెడ్డి, కొత్తకోట మాజీ వైస్ ఎంపీపీ రాములు, కో-ఆపరేటివ్ మాజీ డైరెక్టర్ మూలమల్ల చక్రగిరి వర్ధన్ రెడ్డి ,బి సంపత్ కుమార్ రెడ్డి, శ్రీనివాసులు, కొల్లం , మాజీ గొర్లకాపరుల సంఘం అధ్యక్షులు నరసింహ, పెద్ద నగేష్, చిన్న నగేష్, పెద్దయ్య, రాములు, రాఘవేందర్, భాస్కర్ పాల్గొన్నారు. పామాపురం గ్రామానికి చెందిన కవిత, వేణు నాయుడు ల కూతురు లక్షిత (నిఖిత,) ప్రధానం కార్యక్రమము లో మాజీ వైస్ ఎంపీపీ బి రాములు, మాజీ కో-ఆపరేటివ్ సభ్యులు మూలమల్లచక్రీ గిరి వర్ధన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి లక్ష్మీ, గోవిందు ,బి సంపత్ కుమార్ రెడ్డి, కే విష్ణువర్ధన్ రెడ్డి , అనంతరం రామకృష్ణ పురం సంధ్య పాగా మొగులన్న కనిష్ట పుత్రిక జానకి (భారతి) ప్రధా న కార్యక్రమంలో నరసింహ సవారన్న నాగేంద్రం ,కురుమన్న మొగులన్న లు పాల్గొన్నారు.



# శ్రీ జమ్ములమ్మ అమ్మవారిని, పరశురామ స్వామిని దర్శించుకున్న ఎంపీ డీకే అరుణమ్మ , మాజీ ఎమ్మెల్యే డీకే భరత సింహారెడ్డి..

**గద్వాల జిల్లా ప్రతినిధి, మే 12(నమస్తే ఉదయం)**

నడిగడ్డ భక్తుల ఇలవేల్పు అయిన జమ్మిచేడు శ్రీ జమ్ములమ్మ అమ్మవారి ని, పరశురామ స్వామి వారిని మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె. అరుణ భరత సింహారెడ్డి ,లి నెల్లూరు జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ , బిజెపి జిల్లా యువ నాయకురాలు డికె.స్నిగ్ధ రెడ్డి మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ ఈవో పురందర్ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ,రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ బండల వెంకట రాములు జిల్లా కోశాధికారి మిర్జాపురం రామచంద్ర రెడ్డి, కౌన్సిలర్లు టి. కృష్ణ వేణి,రామ లక్ష్మి,మున్సిపల్ మాజీ చైర్మన్ బండల పద్మావతి , బిజెపి నాయకులు కృష్ణం రాజు, రఘు గౌడ్, పెద్ద పల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు..

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733